


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
శనివారం | 2 ఆగస్టు 2025



# ఒంటిమిట్ట జడ్పీటిసికి 20 నామినేషన్లు

**-అత్యధికంగా టిడిపి నుండే,,,**

**-హోరాహోరీ గా నామినేషన్లు,,,**

**-ప్రచారం ప్రారంభించిన వైసీపీ,,,**

**-అభ్యర్థిని ఇంకా ఖరారు చేయని టిడిపి,,**

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:**

కడప జిల్లా రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నిక కు 24 నామినేషన్లు వచ్చినట్టు రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. అయితే అత్యధికంగా తెలుగుదేశం పార్టీ నుండి నామినేషన్ దాఖలు అవడం, జనసేన, కాంగ్రెస్, వైసీపీ, స్వతంత్రుల నుండి ఇతర నామినేషన్లు దాఖలవడంతో ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ముఖ్యంగా ఒంటిమిట్ట జడ్పీటిసి కి సంబంధించి ఒకవైపు నామినేషన్లు దాఖలు చేస్తూనే వైసిపి నాయకులు ప్రచారాన్ని కూడా ప్రారంభించారు. నామినేషన్ దాఖలు తర్వాత స్క్రూటిని, విత్ డ్రా లతో సంబంధం లేకుండానే అభ్యర్థి ఎవరైనా సరే అనే విధంగా వైసీపీ నాయకులు గ్రామాలలో ప్రచారం ప్రారంభించారు. అలాగే అధికార పార్టీకి సంబంధించి టిడిపి నుంచి అత్యధికంగా నామినేషన్లు దాఖలు చేశారు. దీనికి తోడు జనసేన నుండి కూడా నామినేషన్లు దాఖలు చేసిన టిడిపి అభ్యర్థి బరిలో ఉంటారు అన్నది స్పష్టమైనది. అయితే ఎవరు బరిలో ఉంటారు అధిష్టానం నిర్ణయించే అవకాశం ఉండడంతో టిడిపి తరఫున అత్యధికులు ఆశావాహులు నామినేషన్ దాఖలు చేశారు.

**హోరాహోరీగా సాగనున్న ఉప ఎన్నికలు**

ఒంటిమిట్ట మండలంలో జడ్పీటిసి ఉప ఎన్నికకు రంగం సిద్ధం అయ్యింది. ఒంటిమిట్ట జడ్పీటిసి గా ఉన్న ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో జడ్పీటిసి కి ఉప ఎన్నికలు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అయితే కథ ఎన్నికల్లో ఉమ్మడి కడప జిల్లాలో కూటమి ప్రభుత్వం భారీ విజయాలు సాధించి మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడంతో ప్రస్తుతం జరుగుతున్న ఒంటిమిట్ట, జడ్పీటిసి స్థానాలపై కూటమి కన్నేసింది. అయితే వైసీపీకి కంచుకోట ఆయన ఉమ్మడి కడపలో గత ప్రభుత్వంలో కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి పొందాలని అందుకు ఈ జడ్పీటిసి ఎన్నికలనే వేదికగా చేసుకోవాలని వైసిపి నాయకులు కూడా గట్టి నిర్ణయం తీసుకోవడంతో జడ్పీటిసి ఉప ఎన్నికలు రసవత్తరంగా మారాయి. అయితే వైసీపీలో పోటీ చేసే అభ్యర్థి విషయంలో స్పష్టత ఉన్న, అధికార పార్టీ అయిన టిడిపిలో ఆశావాహులు అధికంగా ఉండడంతో టిడిపి అధిష్టానం గెలుపు గుర్రాన్ని ఎంపిక చేసే పనిలో బిజీగా ఉంది. అయితే శుక్రవారం నాటికి నామినేషన్లు పూర్తవడం రెండు రోజుల్లో అసలు తతంగం మొదలు కావడం, 12వ తారీకు కౌంటింగ్ ఉండడం తో అన్ని పార్టీల నాయకులు గ్రామాల పాటు పట్టారు. మరి చూడాలి ఒంటిమిట్ట జడ్పీటిసి ఎవరివశం అవుతుందో.

# బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ



**-లారీ బోల్తా ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు మూడు లక్షల పంపిణీ**

**-చెక్కులను అందజేసిన కలెక్టర్,,**

2లో

# కూటమి ఏడాది పాలనపై ప్రజల్లో ఆనందం

**-టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్**

**నందలూరు, మేజర్ న్యూస్:** నందలూరు లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ మాట్లాడుతూ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.వైసిపి పార్టీ అబద్దాల లకు పుట్టిన ఇండ్లు అని అన్నారు వైసిపి హయాంలో ప్రజలు అన్ని రకాలుగా ఇబ్బందులు పడ్డారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖంగా ఉన్నామని ప్రతి ఇంట్లో చెబుతున్నారని తెలిపారు .వైసీపీ ప్రభుత్వంలో మద్యం ఏరులై పారిందని ఎక్కడ చూసినా అక్కడ బెల్ట్‌షాపులు మద్యం ప్రియుల జీవితాలతో ఆడుకున్నారని నకిలీ మద్యం తాగి ఎంతోమంది మద్యం ప్రియుల భార్యలు వారి తాళిబొట్టు తెంపేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు సీట్ మిగతా 2లో





## కూటమి ఏడాది పాలనపై ప్రజల్లో ఆనందం

**(మొదటి పేజీ తరువాయి)**విచారణలో మద్యం స్కామ్‌లో ఇప్పటికే ఆరు మంది జైలుకు వెళ్లారని, తప్పకుండా చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని దోషులను శిక్షింపబడుతారని తెలిపారు. గతంలో వైసిపి నాయకులు ప్రభుత్వానికి డిజిటల్ బిల్లులు చెల్లించకుండా కోట్లాది రూపాయలు నొక్కేసారని తెలిపారు. మద్యంలో రంగులు వాడినందు వల్ల ఎంతోమంది మద్యం ప్రియులు ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. నిరంతరం రాష్ట్ర ప్రజల భవిష్యత్తు సంక్షేమం కోసం నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు రాష్ట్రంలో పెట్టుబడులు వెలుగుల వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి రెండు పరుగులు పెడుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో 90వ బూత్ కన్వీనర్ బూసెట్టి కిరణ్, బీసీ గురుకుల పాఠశాల చైర్మన్ వేణు, నాయకులు రమేష్, చంద్ర, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## "విద్యార్థి దినచర్య" పుస్తకాల వితరణ

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని కాలవపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎన్.వెంకటరమణ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన దాతల సహాయముతో ముద్రించిన "విద్యార్థి దినచర్య" పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దినచర్య పుస్తకాలు విద్యార్థులవిద్యాభ్యాసాన్ని క్రమబద్ధీకరించడానికి ఉపయోగపడతాయని తెలిపారు.దాతలు ఎం.సుబహాన్, ఎం.బాబ్జాన్ సేవా భావాన్ని ఆయన అభినందించారు. 159 విద్యార్థి దినచర్య పుస్తకాలను వారు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ఎం.వెంకటరమణ,పి.ఎస్.హెచ్.ఎం.బి.ఈశ్వరయ్య,ఉపాధ్యాయులు ఎం.అనురాధ, జె.భాగ్యలక్ష్మి, పి. రామాంజనేయులు,బి.రవీంద్ర కుమార్, బి. వెంకటరమణ, ఎన్.హరిబాబు,ఎల్. నాగమోహన్ రెడ్డి, నర్సప్పనాయుడు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు రెడ్డిపల్లి చెరువు పై లారీ బోల్తా ఘటనలో బాధిత కుటుంబాలకు కుటుంబానికి 03 లక్షల చొప్పున చెక్కులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పంపిణీ చేశారు.శుక్రవారం రాత్రి రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట గ్రామంలో పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువుపై లారీ బోల్తా ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధితులకు ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, కుటుంబానికి 03 లక్షల చొప్పున 12 లక్షల రూపాయల చెక్కుల పంపిణీపంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జులై నెల 13వ తేదీన పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువుపై లారీ బోల్తా పడి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కుటుంబానికి 03 లక్షల చొప్పున 12 లక్షల రూపాయలు పరిహారం అందించారు. రోడ్డు ప్రమాద బాధిత కుటుంబ సభ్యులైన గజ్జల శ్రీను, గజ్జల వెంకటేశ్వర్లుకు ఒక్కొక్కరికి 3 లక్షలు చొప్పున వెరశి మొత్తం 6 లక్షలు, తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు సునీత, రాజేశ్వరి, గంగయ్య లకు 2 లక్షల చొప్పున వెరశి మొత్తం 6 లక్షలు పంపిణీ చేశారు.



# విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ 5న ధర్నా జయప్రదం చెయ్యండి

### - వామపక్ష పార్టీలు పిలుపు

**మదనపల్లి టౌన్ మేజర్ న్యూస్:** విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా, స్మార్ట్ మీటర్లు రద్దు చెయ్యాలని కోరుతూ ప్రజా సంఘాలు ఆగస్టు 5 చేయతలపెట్టిన ప్రభుత్వ కార్యాలయాల ముందు జరుగు ధర్నా కు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాయని, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు క్రిష్ణప్ప లు పిలుపునిచ్చారు. శుక్రవారం మదనపల్లి పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ ప్రారంభించిన స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ చార్జీలతో పాటు సెకి ఒప్పందం, అదానికి భూముల అప్పగింత వంటి విధానాలను చంద్రబాబు కూడా కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిద్దరి ప్రభుత్వాలకు తేడా లేదని, ప్రధాని నరేంద్రమోడీ చేతిలో ఇద్దరు కీలుబొమ్మగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష పార్టీలు సమరశీల పోరాటం చేయడంతో మమతా బెనర్జీ ప్రభుత్వం బిగించకుండా వెనక్కి తగ్గిందన్నారు. చుట్టు పక్కల రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణలో స్మార్ట్ మీటర్లను బిగించలేదన్నారు. విద్యుత్ భారాల దెబ్బకు విజయనగరం, విశాఖపట్నం లో ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీలు మూతపడ్డాయని, గార్మెంట్ ఫ్యాక్టరీలు సంక్షోభంలో ఉన్నాయని తెలిపారు. ఉన్న స్వదేశీ పరిశ్రమలను మూతవేయిస్తూ, విదేశీ కంపెనీలు ద్వారా ఉపాధి పెంచుతామని ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతోందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న జెన్‌కో నుంచి విద్యుత్ తీసుకోకుండా ప్రైవేట్ నుంచి అధిక ధరతో కొనుగోలు చేస్తూ ప్రజల నెత్తిన ఆ భారాలు మోపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలకొట్టాలని పిలుపునిచ్చిన మంత్రి నారా లోకేష్ అధికారం లోకి రాగానే బిగిస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లపై అదానికి టిడిపి లంగిపోయిందని, సెకి ఒప్పందానికి ఈ ప్రభుత్వం కొమ్ము కాస్తుందని విమర్శించారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ అదాని హబ్‌గా మారిపోతుందని విమర్శించారు. ట్రూడౌన్ పేరుతో ఛార్జీలను తగ్గిస్తున్నామని ప్రజల్లో భ్రమ కల్పిస్తున్నారని చెప్పారు. ప్రజలతో ఓట్లు వేయించుకున్న వైసిపి, టిడిపి ప్రభుత్వాలు భారాలు మోపుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెకి ఒప్పందానికి వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో పాటు ప్రస్తుత ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోర్టులో కేసులు వేశారని గుర్తుచేశారు. ఇప్పుడు మాత్రం గమ్మున ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానితో జరిగిన సెకి ఒప్పందం ఘోరమని, ఏ రాష్ట్రంలోనూ ఇలా జరగలేదన్నారు. అధికారంలోకి వస్తే ఛార్జీలను పెంచబోమని చెప్పి రూ.15 వేలకోట్లు భారం ప్రజలపై టిడిపి మోపిందన్నారు. స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సంస్కరణలు రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. పార్లమెంట్‌లో ఆమోదం లేకుండా వీటిని ఎలా అమలు చేస్తారని నిలదీశారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు అదాని కార్యాలయంలో, మూడు నల్ల వ్యవసాయ చట్టాల బిల్లు అంబాని కార్యాలయంలో రూపొందించారని విమర్శించారు. రాష్ట్రంలో మరో బషీర్‌బాగ్ ఉద్యమాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు ప్రజలను దగా చేస్తున్నాయని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ జరుగుతున్న ప్రజా పోరాటాలు విస్తృతం కావాల్సిన అవసరం ఉందని, అందుకోసం అగస్టు 5 న ప్రజాసంఘాల ఐక్య వేదిక నిర్వహించు ధర్నా కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపియం నాయకులు నాగరాజు, వాల్మీకి సంఘం నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.





## బాస్ ర్యాలీకి అనుమతి లేదు : డీఎస్పీ మహేంద్ర

**మదనపల్లి రూరల్ మేజర్ న్యూస్:** ఈ నెల 9వ తేదీన భారతీయ అంబేద్కర్ సేన (బాస్) తలపెట్టిన ర్యాలీకి ఎలాంటి అనుమతి లేదని మదనపల్లి డీఎస్పీ ఎస్.మహేంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం మదనపల్లి టౌన్-1 పోలీస్ స్టేషన్ నందు సీఐలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుద్ధుని కొండ ఘటనపై దర్యాప్తు పూర్తయ్యిందని, కానీ ఇంకా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనధికారికంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించాలన్న ఆలోచనలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ర్యాలీలు తలపెట్టడాన్ని ఉపేక్షించబోమన్నారు. ఈ మేరకు ఇప్పటికే 19 మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ర్యాలీ నిర్వహణకు అనుమతి లేకుండా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాజంలో తప్పుడు అభిప్రాయాలు ఏర్పడేలా సోషల్ మీడియాలో వదిలే అసత్య ప్రచారాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఇలాంటివి పునరావృతమైతే సైబర్ చట్టాల కింద కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, భద్రతకు ముప్పు వాటిల్లే విధంగా ఎలాంటి చర్యలు చేసిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, అలాంటి వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## క్రీడలలో షిరిడి సాయి కళాశాల విద్యార్థుల ప్రతిభ



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీషిరిడి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయవాడలో జరిగిన చెన్నపతి రామకోటయ్య క్రీడా ప్రాంగణమునందు జూలై 25 26 27 తేదీలలో మూడు రోజులు జరిగిన టెన్త్ ఓపెన్ నేషనల్ గేమ్స్ కిరోగి, ఫూమ్ సే క్రీడల నందు కళాశాల కు చెందిన ఎస్ కె సారా, బాలాజీ, ఒకరు బంగారు, మరొకటి వెండి పథకాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చెంగల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులకు విద్యతో పాటు క్రీడాలను కూడా ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం కళాశాలకు చెందిన సిబ్బంది గెలిపొందిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

## హనుమాన్ బాలాజీ దేవాలయంలో హుండీ చోరీ

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో నెలకొల్ప బడిన శ్రీ హనుమాన్ బాలాజీ ఆలయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయ ద్వారమును పగలగొట్టి దేవాలయంలో ఉన్న హుండీని తీసుకెళ్లారు అని ఆలయ ప్రధాన అర్చకులు కిషోర్ స్వామి శుక్రవారం ఉదయం తెలిపారు. ఆ హుండీని కడప రోడ్డులోని మత్స్య శాఖ కార్యాలయం ఎదురుగా డివైడర్ పై పెట్టి వెళ్లిపోయారు. ఈ మేరకు అర్చకుడు కిషోర్ స్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో ఎర్రగుంటపల్లి ప్రాంతంలో విద్యుత్ వైర్లు, మోటార్లు, స్టార్టర్లు, కేబుల్ వైర్లను దొంగలించుకుని పోతున్నారని ఆ ప్రాంతం రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై పీలేరు పోలీసు శాఖ స్పందించాల్సి ఉన్నది.




## రాష్ట్ర ప్రగతి కోసం అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

### -తనయుడు జునైద్ అక్బరీతో కలిసి చాదర్ సమర్పణ

**మదనపల్లి టౌన్ మేజర్ న్యూస్:** మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా శుక్రవారం రాజస్థాన్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అజ్మీర్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనయుడు, తెలుగుదేశం పార్టీ యువనేత జునైద్ అక్బరీతో కలిసి దర్గాలో చాదర్ సమర్పించారు. నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజల శాంతి, సమృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. రాష్ట్రంలో సమయానికి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, పల్లెలు పచ్చదనంతో పరవళ్లు తొక్కాలని, అన్ని రంగాల్లో ప్రగతిపథంలో రాష్ట్రం దూసుకెళ్లాలని ఆకాంక్షించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తోందని, రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే దిశగా ముందుకెళ్తుందన్నారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమ నాయకత్వంలో అభివృద్ధి పథం నిలకడగా కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ భరోసా... పేదలకు కొండంత ఆసరా

**మదనపల్లి, మేజర్ న్యూస్:** పేదలకు, వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు నిజమైన కొండంత ఆసరాగా నిలుస్తున్నాయని మదనపల్లి ఆర్టీసీ ఈయు 1 మరియు 2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ఏ షోఆఫ్ శీనా అన్నారు. శుక్రవారం మదనపల్లి పట్టణంలోని 14వ వార్డులో





లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి వివరాలను అడిగి తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను శ్రద్ధగా విన్నారు. "పేదరికం లేని సమాజం నిర్మాణమే కూటమి ప్రభుత్వ ధ్యేయం" అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందన్నారు. ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ పంపిణీ జరిగేలా ఏర్పాట్లు చేయడం ప్రభుత్వం ప్రామాణికతకు నిదర్శనమన్నారు. వృద్ధులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 ఇవ్వడం తక్కువ విషయం కాదని, ఆ మాటను నిలబెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల పాలనకు మారుపేరు అని ప్రశంసించారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం ప్రభుత్వం పూనుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీసీ, వృద్ధులు, వికలాంగులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## 25 వ వార్డు లో ఏన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### - టీడీపీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు గురుమూర్తి గౌడ్



**మదనపల్లి టౌన్ మెజర్ న్యూస్:** మదనపల్లె పట్టణం 25 వార్డు నక్కలదిన్నె లో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులచే ఏన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు గురుమూర్తి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా స్థానిక టీడీపీ నాయకులు మల్లి కార్జున రెడ్డి, నాదెళ్ల శివ, రెడ్డి, షంషీర్ తో కలసీ వృద్ధులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా గురుమూర్తి గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందన్నారు. ఏన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతు వులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక భద్రత లేని ఈ వర్గాలు నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ద్వారా తమ జీవనాన్ని సంతోషంగా సాగించడం జరుగుతుందని చెప్పారు. అంతే కాకుండా ఈ మాసం లో నియోజకవర్గం లోని కొత్త వారికి చాలా పెన్షన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్య లను ఇప్పటి కప్పుడు గుర్తిస్తూ వాటిని పరిష్కరించే ధ్యేయంగా ప్రభుత్వం, యంత్రాంగం ముందుకు సాగుతుందని చెప్పారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు జే.వి. రమణ, రైస్ మిల్లు శశి, శీన నాయక్ లు పాల్గొన్నారు.

## లాండ్రీ షాపులో అగ్నిప్రమాదం. స్పందించిన అగ్నిమాపక శాఖ

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు నెహ్రూ వీధి జెండా మాను వద్ద లాండ్రీ షాపులో శుక్రవారం ఉదయం 10 గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. బోడు మల్లు వారి పల్లి కి చెందిన శ్రీనివాసులని వ్యక్తి గత 30 సంవత్సరాలుగా ఉతికిన బట్టలను ఐరన్ చేసి ఇచ్చేవారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు వచ్చి ఐరన్ బాక్స్ లో బొగ్గులు వేసి



నిప్పు పెట్టి పై మత వేయకుండా టిఫిన్ చేయడానికి వెళ్ళిపోయాడు. బొగ్గులు ఉన్న బాక్సులో అగ్ని కనికలు ఎగిరి బట్టలపై పడడంతో అవి బట్టలకు అంటుకున్నాయి. అక్కడున్నవారు గమనించి వెంటనే అగ్నిమాపక కార్యాలానికి ఫోన్ ద్వారా తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన



స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసి ఆర్పేశారు. దీనికి తోడు స్థానిక పోలీసులు కూడా సంఘటన స్థలానికి చేరుకుని సహకరించారు. బట్టలు మొత్తం కాలిపోవడంతో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం కలిగిందని శ్రీనివాసులు తెలిపారు. అగ్నిమాపక శాఖ ఇంచార్జ్ ఎస్సై చలపతి స్థానిక ఎస్సై లోకేష్ మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా వ్యాప్తంగా 218285 ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ
- ఈ నెల నుండి నూతనంగా మంజూరైన 3987 వితంతు పింఛన్లు
- రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సంక్షేమానికి ఆద్యుడు నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. అన్న మయ్య జిల్లా వ్యాప్తంగా 218285 పింఛన్లను అందిస్తున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో ఈ నెల నుండి 3987 నూతన వితంతు పింఛన్లు మంజూరు చేశామని గత నెల వరకు 2,14,298 పింఛన్లు అందజేయబడేవని ఈ నెల నుండి వీటికి అదనంగా వితంతు పింఛన్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగామొత్తం2,18,285 పింఛన్లను ఆగస్టు ఒకటో తారీఖున లబ్ధిదా రుల ఇంటి వద్దనే అందజేయబడుతున్నాయన్నారు.





# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

## సమావేశంలో వెల్లడించిన డి.ఎస్.పి కృష్ణమోహన్



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు రాయచోటి డి.ఎస్.పి కృష్ణమోహన్ రూరల్ సీఐ వరప్రసాద్ పర్యవేక్షణలో చిన్నమండెం ఎస్సై సుధాకర్ చోరీకి గురికాబడినటువంటి మోటార్ సైకిల్ ను రికవరీ చేసి వాటిని దొంగలించి నటువంటి దొంగను అరెస్టు చేసి కోర్టుకు హాజరపరుస్తూ విలేకరుల సమావేశం నిర్వహించినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు ఈ పత్రిక విలేకరుల సమావేశంలో డిఎస్పి కృష్ణమోహన్ మాట్లాడుతూ రాయచోటి పట్టణం పరిసర ప్రాంతమైన ఏజీ గార్డెన్ ఏరియా కు చెందిన షేక్ సద్దాం 25 సంవత్సరాలు తండ్రి పేరు సుభహాన్ ముస్లిమ్స్ కులానికి చెందినటువంటి వ్యక్తి ఇతని వృత్తి స్కూటర్ మెకానిక్ ఇతను గత కొంతకాలము నుండి మెకానిక్ పనిచేస్తూ 8 లక్షల 85000 రూపాయలు విలువయ్యే 6 ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసినట్లు పోలీసులు తెలిపారు గురువారం మండలము లోని వండాడి గ్రామం తూర్పు పల్లి క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై సుధాకర్ వాహనాలు తనిఖీ చేస్తుండగా ముద్దాయిని పట్టుకుని అరెస్టు చేయడం జరిగినట్లు ఆయన వెల్లడించారు అతన్ని అరెస్ట్ అనంతరం విచారణ చేయగా దొంగలించినటువంటి మోటార్ సైకిల్ గురించి ఇచ్చిన సమాచారం మేరకు ఐదు మోటర్ సైకిల్ రికవరీ చేసి వాటి విలువ 885,000 అంచిన వేసి నట్లు డి.ఎస్.పి శుక్రవారం పత్రిక సమా వేశంలో వెల్లడించారు దొంగలించినటువంటి ద్విచక్ర వాహనాలకు నెంబర్‌ప్లేట్లుమార్చడంజరిగిందనివాటినిసంబంధితద్విచక్ర వాహనదా రులకు అప్పుజెప్పడం కూడా జరుగుతుందని ముద్దాయి అయినటు వంటి షేక్ సద్దామును హాజరు పరుస్తున్నట్లు డిఎస్పి కృష్ణమోహన్ తెలిపారు. కార్యక్రమంలో రూరల్ సీఐ వరప్రసాద్ చిన్నమండెం ఎస్సై సుధాకర్‌చిన్నమండెం పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా" పథకం కింద 9 మందికి కొత్త పింఛన్

## నారే సతీష్ కుమార్ రెడ్డి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పేద ప్రజల కనీస అవసరాలు తీర్చడం, వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచడం కోసం వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు "ఎన్టీఆర్ భరోసా" పింఛన్ పథకం ఎంతో ఉపయోగ కరమని తెలుగు దేశం పార్టీ దొడ్డిపల్లి ఇంచార్జ్ నారే సతీష్ కుమార్ రెడ్డి అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు, అదే క్రమంలో పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతినెల సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు ఉదయం 6 గంటల నుండి అర్హులైన వారి ఇంటి దగ్గరికి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. అర్హులైన నిరుపేదలు వితంతువులు ఎన్టీఆర్ భరోసా పథకానికి దరఖాస్తుచేసుకోవడంతోగ్రామపరిధిలో 9 మందికి కొత్తగా మంజూరు కావడంతో దొడ్డిపల్లి సచివాలయ పరిధిలో పంచాయతీ కార్యదర్శి తో పాటు, ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సతీష్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పింఛన్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ వృద్ధాప్య, వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కిడ్నీ / తలసీమియా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 10వేలు, పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి 15 వేలు ఇస్తూ, దేశంలో ధనిక రాష్ట్రాలు ఎన్ని ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్‌పథకం మానవతా దృక్పథంతో పేదలకు సేవ చేస్తూ ఆదరించి ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమిప్రభుత్వంకృషిచేస్తుందనిఅన్నారు. ఈకార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి సిగ్భతుల్లా, వీఆర్వో యల్లప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ అరుణ, మహిళా పోలీస్ నాగమౌనిక,డిజిటల్‌అసిస్టెంట్‌వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి పేటలో వృద్ధాప్య పింఛన్ పంపిణీ



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం రెడ్డిపల్లి పేట గ్రామంలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మరియు కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్ చేతులమీదుగా వృద్ధాప్య పింఛన్ పంపిణీ చేయడం జరిగింది. స్వర్గీయ నంద మూరి తారక రామారావు ప్రవేశపెట్టిన వృద్ధాప్య పింఛనను చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగాతీసుకొని4,000 రూపా యలు చేయడం వృద్ధులకు ఒక వరం లాంటిదని.ఎంతోమంది దీనస్థితిలో ఉన్న వృద్ధులకుఈపెన్షన్ఆకుటుంబానికి పెద్దకొ డుకుగా చంద్రబాబు నాయుడు అందించడం చాలా సంతోషమైనది అని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ రాధమ్మ, మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, కో క్లస్టర్ ఇంచార్జ నరసాపురం శివాజీ, నరసాపురం సుబ్బన్న, ప్రేమ కుమార్, జీ.వి టైలర్, రొంపిచర్ల పెంచలయ్య, కొర్నూతుల చంగల్ రాయుడు, నంద్యాల నరసింహులు, నారాయణమ్మ,అమ్మణ్ణి,నరసాపురం నరసిం హులు,శివయ్య,తెలుగుదేశంపార్టీ నాయ కులు,కార్యకర్తలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం

## - ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి



**గాలివీడు,మేజర్ న్యూస్ :** ప్రజలకు సేవలు చేసుకొని అవకాశం రావడం పూర్వజన్మ సుకృతమని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి కొనియాడారు. సోమవారం ప్రభుత్వ ఉపాధ్యాయుడైన కుడుమల రామచంద్రారెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం రావడం చాలా గొప్ప విషయమని ఆ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవడం మన అందరి బాధ్యతని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యో గస్తులు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటారని తెలిపారు. కుడుముల రామచంద్రారెడ్డి వివిధ ప్రాంతాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ విద్యార్థులను క్రమశిక్షణతోపాటు మంచి విద్యను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తు మరియు సమాజ అభివృద్ధి ఉపాధ్యాయుల చేతులలోఉన్నదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక సంద ర్భంలో పదవి విరమణ తప్పదని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడుకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ పెరేడ్‌కు 5 మంది ఎంపిక







**పీలేరు మేజర్‌న్యూస్ :** స్థానిక సంజయ్ గాంధీ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పీలేరు కి చెందిన ఐదు మంది ఎన్ సిసి విద్యార్థులు విజయవాడలో 15 ఆగస్టు 2025న జరగ నున్న స్వతంత్ర దినోత్సవ పెరేడ్‌లో పాల్గొన డానికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంపికైన వారిలో ఎస్ యుఓ రాయల్ మనోజ్ కుమార్, ఎన్ శశి కుమార్ రెడ్డి, కళ్ళ చందు, వై కుశల్ కుమార్, ఎం రాజేంద్రఉన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి ఎంపికైన విద్యార్థులకు అభినందిస్తూ వారి ఎంపిక కళాశాలగౌరవాన్నిపెంచిందనిఈ అవకాశం తో తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని తద్వారా కళాశాల పేరు ప్రతిష్టలను పెంచా లనిపిలుపునిచ్చారు.ఎన్‌సిసిఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ వెంకట రమణయ్య మాట్లాడుతూ 29 ఆంధ్రబెటాలియన్‌లోసంజీవ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీకళాశాల అత్యుత్తమంగా నిలవడానికి విద్యార్థులుసాధించిన ఇటువంటి విజయాలు దోహదపడతాయిఅనిస్వతంత్రదినోత్సవ వేడు కలలోకళాశాలవిద్యార్థులుపాల్గొనడం కళాశా లకిగర్వకారణంఅనిఇదిఇతర విద్యా ర్థులకు స్ఫూర్తిదాయకంగానిలుస్తుందని అన్నారు.

# చేతి పంపుల్ని వదిలేసిన నిర్లక్ష్య పాలన

– ప్రజాధనంతో వేసిన పంపులకు మరమ్మత్తులే లేవు – మిషన్ భగీరథ కూడా వారానికి ఒక్కరోజే నీటి కోసం అవస్థలు



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** వీరబల్లి మండలం లోని కొన్ని గ్రామాల్లో ప్రజలకు తాగునీటి కోసం తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రజాధనంతో ఎన్నో లక్షల రూపాయలు ఖర్చు చేసి వేసిన చేతిపంపులు ప్రస్తుతం పనికి రాక విరిగిపడ్డాయి. మరమ్మత్తులు జరగక నీటి కోసం గ్రామస్తులు ఆరాటపడుతున్నారు. గత కొన్ని నెలలుగా వీటి మరమ్మత్తులకు నాధుడే లేకపోవడం గమనార్హం. చేతిపంపుల రిపేర్లకు నియమించాల్సిన మెకానిక్లు ఎక్కడా కనిపించకపోవడం, అసలు ఉన్నారో లేదో తెలియని పరిస్థితి ఏర్పడింది. గ్రామపంచాయతీల వద్ద బడ్జెట్ లేక పంచాయతీ కార్యదర్శులు"పైసా కూడా లేదు" అంటూ చేతులెత్తేస్తున్నారు. అధికార యంత్రాంగం నుంచి కనీస శ్రద్ధ లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసం తృప్తితో ఉన్నారు. ఇక మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీళ్లు కూడా వారానికి ఒక్కరోజు మాత్రమే రావడం. కొన్ని చోట్ల అదికూడా నేరుగా రాకపోవడం వల్ల ప్రజలు వారం మొత్తం నీటి కోసం ఆందోళన చెందుతు న్నారు. చేతిపంపులు పనిచేయక, భగీరథ నీళ్లు అందక గ్రామస్తుల పరిస్థితి మరింత క్షీణిస్తోంది. వచ్చే నీటిని చక్కగా నిల్వ చేసుకునే పరిస్థితి లేకపోవడంతో నిత్యవసరాల కోసం దుర్వినియో గానికి గురవుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జిల్లా అధికారులు, సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి మండలంలోని అన్ని గ్రామాల్లో చెల్లి పోయినచేతిపంపులను మరమ్మతు చేయించాలని, మిషన్ భగీరథ నీటి సరఫరాలో నిర్దిష్టంగా మార్పులు తేవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల జీవనోపాధికి మూలమైన తాగునీటి విషయంలో నిర్లక్ష్యం తక్షణమే తొలగించాల్సిన అవసరం ఉందని స్థానికులు గట్టిగా పేర్కొంటున్నారు.

# కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో కలప రవి పుట్టినరోజు వేడుకలు



**పీలేరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలప రవి పుట్టినరోజు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి బాబు రెడ్డి, పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్, ప్రజా ప్రతినిధులు, కూటమి శ్రేణులు, జనసేన కార్య కర్తలు పాల్గొని ఆయన పుట్టినరోజు సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. కలప రవి పుట్టినరోజు సందర్భంగా పేదలకు నాలుగు రోడ్ల కూడలిలో పేదలకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ జిల్లా స్థాయిలో పేరు ప్రఖ్యాతలు పొందారని అంచెలంచెలుగా ఎదిగి మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని, అందుకు అవసరమైన ఆత్మ ధైర్యాన్ని, ఆరోగ్యాన్ని, ఆదా యాన్ని ఆ భగవంతుడు అందించాలని ఇలాంటి పుట్టినరోజులుమరెన్నోజరుపుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, పట్టణ అధ్యక్షులు దలవాయి సురేష్ కుమార్ రెడ్డి, (కంచి సూరి) మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీకర, ఎన్ఎంయు నేషనల్ మజ్దూర్ యూనియన్ పీలేరు డిపో గౌరవ అధ్యక్షులు, సింగల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డప్పరెడ్డి,పీలేరుఆర్టీసీడిపోఎంప్లాయిస్ యూని యన్ గౌరవ అధ్యక్షులు ప్రముఖ నాయకులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోల కిషోర్ నాయుడు, పోలిశెట్టి సురేంద్ర, (సాపల సూరి)రామకృష్ణారెడ్డి, యువ నాయకులు గుర్రం నరేష్ కుమార్ రెడ్డి, రెడ్డి ముని, వెంకీ,సురేష్, తూగంటిరెడ్డప్ప,రమేష్, సురేష్‌జనసేన నాయకులు వి. పల్లెపు మోహన్ కృష్ణ, టి.గురు మోహన్, ధన శేఖర్, చిరంజీవి, ధనుంజయ, సుబ్బయ్య, నవీన్ రాజేష్ ప్రజా ప్రతినిధులు కూటమి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మేనేజ్మెంట్ విభాగపు ఫలితాల్లో శ్రీ సాయి విద్యార్థుల అద్భుత విజయం







**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ విభాగం (ఎంబీఏ) విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి విశేషమైన విజయాన్ని అందుకున్నారు. ఇటీవల యూనివర్సిటీ విడుదల చేసిన ఎంబీఏ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాల్లో ఈ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి అగ్ర స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బి. అమృత 85 శాతం మార్కులతో ప్రథమ ర్యాం కు,ఎస్. రుమానా 81.62 శాతం మార్కులతో ద్వితీయ ర్యాంకు,డి. శ్రావణి 81.12 శాతం మార్కులతో తృతీయ ర్యాంకుసాధించి యూని వర్సిటీ స్థాయిలో అగ్రగాములుగా నిలిచారని వెల్ల డించారు. ఈ ఘన విజయం విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత మరియు కళాశాల కల్పిస్తున్న విద్యా మౌలిక వసతుల ఫలితమని పేర్కొన్నారు. ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినంది ంచారు. ప్రతి ఒక్క విద్యార్థికి నైపుణ్యాభివృద్ధికి అవసరమైన వర్క్‌షాప్‌లు, ఇంటర్న్షిప్‌లు, ప్లేస్‌మెంట్ శిక్షణలు మరియు పరిశ్రమలకు అను గుణమైన శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు పఠనం లో అంకితభావం, క్రమశిక్షణ అవసరమని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్ధేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విజయం సాధించడానికి కృషి తప్పనిసరి అని, ఈ విజ యవంతమైన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ఇతరులు కూడా ఉత్తమ ఫలితాల సాధనకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా. వి. వెంకట రమణ, మేనేజ్మెంట్ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్, ఇతర అధ్యాపక బృందం విజయం సాధించిన విద్యా ర్థులను హృదయ పూర్వకంగా అభినందించారు. వారు మేనేజ్మెంట్ విభాగ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, కళాశాల విద్యా ప్రమాణాలను మరి ంత ఉన్నతంగా తీసుకెళ్లే దిశగా కొనసాగుతామని పేర్కొన్నారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎప్పటికప్పుడు విద్యా నాణ్యతను మెరుగు పరచడంలో ముందుండి, విద్యార్థుల భవిష్యత్తుకు మేలైన వేదికగా నిలుస్తోందని, ఈ విద్యా సంస్థలో విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యవృద్ధి, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన సామర్థ్యాల కలిగినవారిగా తీర్చిదిద్దబడుతున్నారని వారు తెలిపారు.

# శక్తి యాప్ పై అవగాహన సదస్సు



**రాజంపేట, మేజర్ న్యూస్:** మహిళల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచమని రాజంపేట పట్టిన పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జమాలుల్లా ఖాన్ తెలిపారు. శుక్రవారం రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ శక్తి యాప్ పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో శక్తి వాట్సాప్ నంబర్లు అయిన 79934-85111 ఈ నెంబర్లకు మెసేజ్ చేసిన ఫోన్ చేసిన పోలీసులు వెంటనే స్పందిస్తారని తెలిపారు. ఈ యాప్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక రక్షణ ఉంటుందని కావున ప్రతి ఒక్క విద్యార్థి శక్తి యాప్ వారి వారి సెల్ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని ఉంచుకోవాలని తెలిపారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో నీ ప్రతి ప్రదేశాల్లో కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గ్రామాల్లోని ప్రజలకు మహిళలకు ఈ శక్తి అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు చదువుకునే వయసులో చెడు స్నేహాలకు దూరంగా ఉంటే సైబర్ నేరాలతో పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి అభ్యాసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు.



# 3న వెలిగల్లు కుడుకాలవకు నీరు విడుదల

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** ఈనెల మూడవ తేదీన ఆదివారం వెలిగల్లు ప్రాజెక్టు నుంచి కుడి కాలువకు నీటిని విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు డి ఈ భాస్కర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర రవాణా క్రీడయువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా ఖరీఫ్ సీజనలో వివిధ రకాల పంటల సాగు కోసం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని రైతులువిజ్ఞప్తిచేశారనివారివిజ్ఞప్తి మేరకు నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

# సమీకృత బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేటలోని శ్రీరాముల మిట్ట లో ఉన్న సమీకృత బాలుర వసతి గృహాన్ని ఎంపీడీవో శిరీష శుక్రవారం తనిఖీ చేశారు. భోజనశాల, మిడ్ డే మిల్స్, విద్యార్థులు అందించే శుద్ధమైనత్రాగునీరు పారిశుధ్యం మరుగుదొడ్ల నిర్వహణ బేష్ అని వార్డెన్ ను ప్రశంసించారు. అలాగే హాస్టల్లో ప్లాంటేషన్ కూరగాయల పెంపకం బాగుందన్నారు. విద్యార్థుల హాజరు, రికార్డ్ మెయింటినెన్స్, స్టాక్ రిజిస్టర్ లనం తనిఖీ చేశారు. ఎంపీడీవో విద్యార్థులతో కలిసి హాస్టల్లో అల్పాహారం చేశారు.



సూర్య
www.suryaa.com
శనివారం
2 ఆగస్టు 2025

# ఆటో కార్మికులను చంద్రబాబు ఆదుకోవాలి

### రాష్ట్రయూనియన్ నాయకుడు బోదేషా వల్లి



**పీలేరు మేజర్‌న్యూస్** : ఈనెల 15వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించనున్నారన్న విషయం సంతోషమే అయినప్పటికీని ఆటో కార్మికులు బతుకులు మాత్రం రోడ్డున పడే అవకాశాలు నిండుగా కనిపిస్తున్నాయని బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బోదేషా వల్లి శుక్రవారం తెలిపారు. ప్రయాణికులలో 50% మహిళలే ఉన్నారని ఇప్పటికే ఆటో కార్మికులు చాలీచాలని ఆదాయాలతో జీవనం సాగిస్తున్నారని ప్రతి దినం 500 రూపాయలు కూడా ఆదాయం రావడం లేదని నూటికి 90 శాతం ఆటో కార్మికులు ఆటో డ్రైవర్లు వారి ఆటోలను కొదవపెట్టారని . ఇటు సంసారం అటు ఫైనాన్స్‌లో అప్పులు తీర్చలేని అప్పులు బాధతో జీవనం సాగిస్తున్నా మని ఆయన తెలిపారు. ఈ విషయంపై ఆటో కార్మికులలో భయ ఆందోళనలు ప్రారంభమయ్యాయి అని. ఆగస్టు 15వ తేదీ తర్వాత మా కుటుంబాలలో జీవనం ఎలా సాగించాలో తెలియని అయోమయ పరిస్థితి ఆటో డ్రైవర్లు ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో కార్మికుల దృష్ట్యా వారికి వీలైనంతవరకు సహాయం చేసి ఆదుకోకపోతే ఆటో డ్రైవర్లు కుటుంబాలతో సహా అందరూ రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తున్నాయని భోదేషా వల్లి తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా వృద్ధులకు ఒక వరం



**గాలివీడు,మేజర్‌న్యూస్** : ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఒక వరమలాంటిదని ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్ పేర్కొన్నారు. ఆయన మండల కేంద్రంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గాలుడు మండలంలో 288 క్లస్టర్ ద్వారా 6926 పింఛన్లను పంపిణీ చేశామని తెలిపారు ప్రస్తుతం గాలివీడు మండలానికి 112 కొత్త వితంతు పింఛన్లు మంజూరయ్యాయని వాటిని కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు మొత్తం 7038 పింఛన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలలో 90% పైగా పింఛన్ల పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఒంటిమిట్టలో వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి ఎన్నికల ప్రచారం

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్** : ఒంటిమిట్ట మండలం రాచపల్లిలో ఇంటింటి ఎన్నికలప్రచారం చేసిన జడ్పిటిసి అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డికి సంఘీభావం తెలిపి, ప్రచారంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు పాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, జడ్పిటిసి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షుడు శివారెడ్డి, మాజీ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, నందకిషోర్ రెడ్డి, నాగార్జున రాజు, భారీగా వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



# జాతీయ ఐక్యతకు ప్రతీక స్కాట్ స్కార్ఫ్ దినోత్సవం

### – అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ పఠాన్ మహమ్మద్ ఖాన్

**మదనపల్లి టౌన్ మేజర్‌న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా స్కౌటింగ్ ఉద్యమం గుర్తుగా ప్రతిసంవత్సరంఆగస్టు1నప్రపంచస్కౌట్ స్కార్ఫ్ దినోత్సవంనిర్వహించబడుతుంది.స్కౌటింగ్ ఉద్యమ స్థాపకుడు లెఫ్టినెంట్ జనరల్ రాబర్ట్ బాడెన్–పావెల్ 1907లో బ్రిటన్‌లోని బ్రౌన్సీ ద్వీపంలో నిర్వహించిన తొలి స్కౌటింగ్ శిబిరానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా అధికారుల కు గౌరవ సూచికంగా స్కార్ఫ్‌ను అలంకరిస్తారు.ఇందులోపాల్గొన్న స్కౌట్స్ అందరూ తమ స్కార్ఫ్‌లు ధరించి స్కౌటింగ్ పట్ల గౌరవాన్ని, స్నేహాన్ని, సేవా భావాన్ని చాటుతారు. స్కౌటింగ్‌లో అభివృద్ధిచెందేఐక్యత, నాయకత్వం, సేవా దృక్పథం వంటి విలువల ప్రాధాన్యతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది.ఈ సందర్భంగా స్కౌటింగ్ ద్వారా యువతలోదేశభక్తి,క్రమశిక్షణ,సామాజిక బాధ్యతా భావం పెంపొం దించవచ్చునని అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ పఠాన్ మహమ్మద్ ఖాన్ వ్యాఖ్యానించారు.



# రాజకీయ కక్ష్యలతో టమోటా పంట నష్టం చేయడం తగదు

### – నిలదీసిన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ – పోలీసులు కేసు నమోదు చేసి రైతును అదుకోవాలని డిమాండ్



**మదనపల్లి టౌన్ మేజర్‌న్యూస్ :** లక్షలాది రూపాయల వెచ్చించి సాగు చేసిన టమోటా పంటకు తీవ్రంగా నష్టం చేయడం ఎంత మాత్రం సమంజసం కాదనిమదనపల్లె వైసిపి సమన్వయ కర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు. శుక్రవారం రామసముద్రం మండలం గొల్లపల్లిలో పూర్తిగా పంట నష్ట పోయిన రైతు హరి క్రిష్ణ టమాట పొలాన్ని స్థానిక నాయకులతో కలసి నిస్సార్ అహ మ్మద్ పరిశీలంచారు. ఇప్పుడిప్పుడే మార్కెట్‌లో టమాటకు డిమాండ్ పెరుగుతున్న పరిస్థితిలో వైసిపి మద్దతుదారుడి పంటను ధ్వంసం చేయ డాన్ని ఖండించారు. త్వరలో పంట చేతికొచ్చే సమయంలో నాశనం చేయడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రామసముద్రం మండలంలో నిస్సార్ అహ మ్మద్ బాబు ష్యూరిటి మోసంగ్యారంటీ కార్యక్రమం చేపట్టిన సమయంలో రైతు హరిక్రిష్ణ నిస్సార్ అహమ్మద్‌కు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై పోలీసులు సత్వరం కేసు నమోదు చేసి, పంటకు నష్టం చేసిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధిత రైతు కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

# బాలల అక్రమ రవాణాపై విస్తృత ప్రచారం

### దక్షిణాది రాష్ట్రాలు ప్రధాన కేంద్రాలుగా మారుతున్నాయి – పోర్డ్ డైరెక్టర్ జల్లా లలితమ్మ





**మదనపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మానవ అక్రమ రవాణాకు బలమైన మూలాలు ఉన్నాయని, వాటి నిర్మూలనకు సమగ్ర చర్యలు అవసరమని పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 26 నుండి ఆగస్టు 1 వరకు పోర్డ్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు."బాలల అక్రమ రవాణా అనేది తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, అపహరణ, లైంగిక దోపిడీ వంటి అనేక క్రూరచర్యలతో లోతుగా ముడిపడి ఉన్న ఘోరమైన సమస్య" అని తెలిపారు. ఎన్‌సీఆర్‌బీ (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) విడుదల చేసిన 2020 గణాంకాల ప్రకారం, మానవ అక్రమ రవాణాలో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణ 184 కేసులతో రెండవ స్థానం, ఆంధ్రప్రదేశ్ 171 కేసులతో మూడవ స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ రవాణాకు గురైన బాలల సంఖ్యను 'తప్పిపోయిన' బాలల గణాంకాలతో పోల్చి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2019తో పోలిస్తే 2020లో తప్పిపోయిన బాలల సంఖ్య 15 శాతం పెరిగి 549 నుంచి 636కు చేరిందని, తెలంగాణలో ఈ సంఖ్య 19 శాతం పెరిగి 655 నుంచి 777కు పెరిగిందన్నారు."పిల్లల ప్రాథమిక హక్కులను హరించి, వారిని లైంగిక దోపిడీ, శ్రమదోపిడీ, ప్రమాదకర వృత్తుల వైపు నెట్టే ఈ వ్యవస్థను నిర్మూలించాలంటే మూలస్థాయిలో అవగాహన పెంచడమే మార్గమన్నారు. ఇందులో ప్రభుత్వ యంత్రాంగంతో పాటూ ప్రజల పాత్ర ఎంతో కీలకమన్నారు. అంతేకాకుండా బాల బాలికల సంఘాలు, కిశోర బాలికల సంఘాల ద్వారా అవగాహన కల్పించాలని, ఐ.ఈ.సి మెటీరియల్స్‌ను పాఠశాలల్లో పంపిణీ చేయడమే కాకుండా పేరెంట్స్ గ్రూప్‌లు, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు సామర్థ్యం పెంచాలన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసు, పంచాయతీ సిబ్బందితో కలిసి ర్యాలీలు, కళాజాతరలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోర్డ్ సిబ్బంది నరసింహులు, అల్తాఫ్, జయలక్ష్మి, సుభాషిణి, నిర్మల పాల్గొన్నారు.

# ఎన్నిక హామీలను నెరవేర్చుతున్న టీడీపీ ప్రభుత్వం : ఆర్.జె.వెంకటేష్

### నేడు అన్నదాతలకు నగదు జమ – 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**మదనపల్లి టౌన్ మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుఇచ్చిన ప్రతి హామీని టీడీపీ ప్రభుత్వం స్థిరంగా అమలు చేస్తోందని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ అన్నారు. శుక్రవారం నిమ్మనపల్లి మండలం రాచవేటివారిపల్లిలో 'సుపరి పాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా స్థానికులతో మమేకమై మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఇప్పటికే పెన్షన్లను పెంచి పంపిణీ చేయడమైందని, గ్రామాల్లో నీటి సమస్యల పరిష్కారానికి కొత్త బోర్లను ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే వీధిలైట్లు లేని ప్రదేశాలలో కొత్త లైట్లు అమర్చనున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లోని అన్ని సమస్యలనూ దశలవారీగా పరిష్కరించనున్నామన్నారు.నేడు అన్నదాత సుఖీభవ పథకం క్రింద రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి రానుందన్నారు."అన్న క్యాంటీన్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని రూ.5కే అందిస్తున్నాం. సూపర్ సిక్స్ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష సేవాభావంతో ప్రజాసమస్యలపైపనిచేస్తున్నారని,ఆయనమార్గదర్శకత్వంలోనేపెన్షన్లు అర్హులకు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ, వెంకటరమణ, వీరభద్ర, గోపాలు, శంకర, చల్లా గుర్రప్ప, రుక్మిణి, ప్రగతి తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతగా పూర్తి చేయాలి - అభివృద్ధి కార్యక్రమాలపై ఆకట్టుకునేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలి - జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈ నెల 15న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సంయుక్త కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించేందుకుఅధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటుచేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండా లన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌నుకూడా ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆర్డిఓ, తహసీల్దార్, మునిసిపల్ కమీషనర్ లకు సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి వెంకటాద్రి డిఆర్ఓ మధుసూదనరావు, ఆర్డిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనున్న ముఖ్యమంత్రి : పోలిశెట్టి సురేంద్ర

**పీలేరు మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఎన్నికల ప్రచార సభలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటే నెరవేరుస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోతున్నారని నేడు కేంద్ర ప్రభుత్వ నిధులతోపాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులను జోడించి అన్నదాతల ఖాతాలలో జమ చేస్తున్నారని . పీలేరు నియోజకవర్గం టిడిపి ప్రచార కార్యదర్శి పోలిశెట్టి సురేంద్ర శుక్రవారం తెలిపారు. తొలుత ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లను వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు దివ్యాంగులకు 6000 కిడ్నీ బాధితులకు 10000 పూర్తి అంగక అంగవైకల్యం ఉన్నవారికి 15000 రూపాయలు ప్రతినెల 1వ తేదీ ఉదయం వారి ఇండ్ల వద్దకి వచ్చి రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని . దీపం పథకం కింద ఇప్పటివరకు



రెండు గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా పంపిణీ చేశారని ఆయన తెలిపారు. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు తల్లులు ఖాతాలో వేశారనినిరుద్యోగయువతకు 16347 ఉద్యోగాలకు ఇటీవలె డీఎస్సీ పరీక్షలు నిర్వహించారని పోలీసు శాఖలోనూ పారిశ్రామిక రంగంలోనూ ఎనిమిది లక్షల 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు శ్రద్ధ చూపుతున్నారని రాష్ట్రంలో ఇప్పటికే 204 అన్న క్యాంటీన్లు ప్రారంభించారని ఈనెల 15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సులలోజిల్లాలోఉచిత ప్రయాణం కల్పించనున్నారని రైతుల కు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేశారని 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించారని మత్స్య కారుల సేవలో పథకం కింద వేట నిషేధ కాలభృతి 20 వేలకు పెంచారని అంగన్వాడి వర్కర్లకు లక్ష రూపాయలు , హెల్పర్లకు 40,000 గ్రాచ్యూటీ మంజూరు చేశారని. రైతులకు 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నారని పోలిశెట్టి సురేంద్ర తెలిపారు.

## 4న వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణకు ఛలో ఢిల్లీ

- జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి - విఆర్ఎస్ఎస్ అధ్యక్షులు పొదల నరసింహులు పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఆగష్ట్ 4వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు పిలుపు నిచ్చారు. గురువారం మదనపల్లిలో చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా వాల్మీకులను ఎస్టీ లో చేరుస్తామంటూ రాజకీయ నాయకులు మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సుబ్రమణ్య కమిటీ వేసి వాల్మీకులను తప్పక ఎస్టిలో చేరుస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. వైయస్సార్సిపి ప్రభుత్వం వాల్మీకులను ఎస్టిలో చేరుస్తామని మోసం చేశారని,అనంతరం తెలుగు దేశం ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబులు తాము అధికారంలోకి రాగానే వాల్మీకు లను ఎస్టీల్లో చేరుస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి ఏడాది గడుస్తున్నా ఆ ఊసే ఎత్తలేదన్నారు. అయితే తాము అసెంబ్లీలో ఎస్టీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపామని,అక్కడ బిల్లు పాస్ కావాల్సిందని టిడిపి పెద్దలు చెబుతున్నారని గుర్తు చేశారు. అయితే కేంద్రం ఎందుకు ఎస్టీ బిల్లును పునరుద్ధరణ చేయలేదో సమాధానం చెప్పాలని కోరారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ఈనెల 4వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ నందు అన్ని రాష్ట్రాల వాల్మీకి బిడ్డలతో కలిసి మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మానికి గ్రామాలు,మండలాలు, పట్టణాల నుంచి వాల్మీకి బిడ్డలు తరలివచ్చి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. ఢిల్లీలో తమకు సానుకూల స్పందన రాకపోతే తిరిగి విజయ వాడలో ఆందోళన కార్యక్రమాలకు చేపడతామ న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద నమ్మకం ఉందని,మా నమ్మకాన్ని వమ్ము చేయ కుండా ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో ఎస్టీ సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లోకోశాధికారివిజయ మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు తరకొండరఘు,నియోజకవర్గగౌర వాధ్యక్షులుదేగలరామకృష్ణ,కట్టుబావిమధు, ప్రొద్దుటూరు కమ లాకర్, పసు పులేటిసూరి, మేకలభరత్, మేకలగుర్రప్ప,టి. శంకరలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ ముమ్మరం



**పెనగలూరు ,మేజర్ న్యూస్ :** పెనగలూరు మండలం పరిధిలోని కందుల వారి పల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్ అధికారి విజయరావు ఆగస్టు ఒకటో తారీఖున వృద్ధుల మరియు వితంతువు, వికలాంగుల, ఫంక్షన్లను ముమ్మరంగా లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్లి అందజేయడం జరిగినది, ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ్ రావు, ప్రసంగిస్తూ , కూటమి ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేయడం లో మంచి కార్యక్రమం పెన్షన్లు లబ్ధిదారులకు 4000 రూపాయలు పెంచి ఇవ్వడం, దీనితో అవ్వ తాతల మోకాళ్లలో, చిరునవ్వులు పూస్తున్నా యి అని ఆయన తెలియజేశారు. పెన్షన్ అర్హత కలిగిన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు పెన్షన్ నగదు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో పద్మభూషణ్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా వేయాలి

**రైల్వేకోడూరు ,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని బుడుగుంటపల్లి పంచాయతీలో డోర్ టు డోర్ చెత్త సేకరణ పనులనుజిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ కోడూరు ఎంపీడీవో నాగార్జున రావు , సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ అయ్యవారిపల్లి గ్రామ ప్రజలతో మాట్లాడి వారానికి రెండు రోజులు చెత్త బండి మీ ఊరికి వస్తుందని అందులో తడి చెత్త, పొడి చెత్త, వేరు వేరు చేసి చెత్త బండి లొ వేయాలన్నారు.



# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



**ఓబులవారిపల్లి,మేజర్‌న్యూస్:** ఒకటవ తేదీ నుండి 7వతేదీ వరకు అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు గుణావతి తెలిపారు. మంగంపేట అంగన్వాడి సెంటర్ లో తల్లి పాల వార్షికోత్సవ సంబరాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగాఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వాలని అందువలన తల్లికి బిడ్డకి ఎంతో ఆరోగ్యమని దీనిని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆమె తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తప్పనిసరిగా తాపించాలని బిడ్డకు పాలు ఇచ్చే క్రమంలో అనేక అనారోగ్య సమస్యలు రావని ముఖ్యంగా ఇప్పటి కాలంలో క్యాన్సర్, అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కొంతమంది బిడ్డకు పాలిస్తే అందం పోతుందని తొందరగాముసలివారుఅవుతారనిఅపోహలతోఉన్నారని అందువలన కొంతమంది బిడ్డలకుపాలుపట్టడం లేదని ఇలాంటి వాటిని అధిగమించాలంటే ప్రతి ఒక్కరు కూడాఅనారోగ్య సమస్యల బారిన పడకుండా కచ్చితంగా పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వాలని మన పెద్దలు చెప్పిన మాటలు వినాలనిఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీటీచర్లు,ఆశవర్కర్లు,మహిళలు,పలువురు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్ల మంజూరు – లబ్ధిదారుల నుంచి చంద్రబాబుకు కృతజ్ఞతలు



**పెనగలూరు,మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలానికి చెందిన కట్టవారిపల్లి పంచాయతీ పరిధిలో తాజాగా ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 8 పింఛన్లు లబ్ధిదారులకు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా ఎంపీటీసీ శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ, "వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వంటి అర్హులైన వారికి ప్రభుత్వ పింఛన్లు వచ్చేందుకు ప్రయత్నించి ఇవి సాధ్యమయ్యాయి" అని తెలిపారు. వారిప్రకారం, శుక్రవారం రోజున గ్రామంలో లబ్ధిదారులకు ఈ పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ జీవితంలో ఆర్థిక భరోసా అందించిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మరియు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ కి ముక్కారూపానంద రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎంపీటీసీ శ్రీనివాస నాయుడుకు తమ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని పథకాలు గ్రామానికి అందించాలని ఆకాంక్షించారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత

– ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి రైల్వే కోడూరు నియోజకవర్గం చైర్మన్ ఆర్. పూర్ణ చంద్ర రాజు




**రైల్వే కోడూరు టౌన్,మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండల పరిధిలోని వెంకటపతి రాజు కండ్రిక గ్రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు రైల్వే కోడూరు నియోజకవర్గం చైర్మన్ పూర్ణ చంద్ర రాజు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితంపై ప్రభావం చూపుతాయని అన్నారు. యువత మాదక ద్రవ్యాల ప్రభావానికి గురికాకుండా ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలని పిలుపునిచ్చారు. యువత, ప్రజలందరి సహకారంతో పోరాడితేనే మాదక ద్రవ్యాల వినియోగం నివారించవచ్చునని తెలిపారు. రైల్వే కోడూరు నియోజకవర్గం వైస్ చైర్మన్ డి. సతీష్ కుమార్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ, తమ సామాజిక బాధ్యతను గుర్తుచేసుకొని దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్ సి. ఎస్. సౌభాగ్యవతి మాట్లాడుతూ తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని, నేడు తాము కూడా ఆయన అడుగుజాడల్లో సామాజిక సేవలో భాగంగా ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. యువత మత్తుకు చిత్తు కావద్దని, అలాగే సైబర్ నేరాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తుకు, సైబర్ నేరలకు భలి కావద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పుష్పలత, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం

సీఐ హేమ సుందర్ రావు



**రైల్వే కోడూరు టౌన్,మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని విడిజం పాఠశాలలో శుక్రవారం రైల్వే కోడూరు సర్కిల్ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావు విద్యార్థులకు శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నివసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థులు శక్తి యాప్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అత్యవసర సమయాల్లో శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 ఈ నెంబర కు మెసేజ్ చేసిన ఫోన్ చేసిన పోలీసులు వెంటనే అక్కడికి వస్తారని ఈ యాప్ ద్వారా విద్యార్థిని విద్యార్థులు కు పూర్తి రక్షణ ఉంటుందని కావున ప్రతి ఒక్క విద్యార్థి శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలను పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.

# డాక్టర్ మడితాటి మధుసూదన్ రెడ్డిని పరామర్శించిన మంత్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి పట్టణం ఎస్ కాలని లో నివాసం ఉండే కీర్తిశేషులు టిడిపి నాయకులు,మాజీ ఎంపీపీ మడితాటి రాజారెడ్డికుమారుడు డాక్టర్ మడితాటి మధుసూదన్ రెడ్డి ఇటీవలే అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని వారి నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారిని పరామర్శించడం జరిగింది. అదే నేపథ్యంలో వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్యం కుదుట పడి త్వరలోనే జనస్రవంతిలోకి రావాలనిఆకాక్షించారు. వారివెంటటిడిపినాయకులుమాజీ సర్పంచ్ వెంకట్రామి రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,ఆంజనేయులు రెడ్డి, రెడ్డి శేఖర్ రెడ్డిలు ఉన్నారు.

# జడ్పిటిసి ఉపఎన్నికకు నామినేషన్ దాఖలు చేసిన బొడ్డే వెంకటరమణ

**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నిక సంబంధించి నామినేషన్ దాఖలు బొడ్డే వెంకటరమణ తన నామినేషన్ పత్రాలను కడప జిల్లా జడ్పీ సీఈవో ఓబులమ్మకి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ విజయ శేఖర్ రెడ్డి, కొమర వెంకట నరసయ్య చెప్పిడి మహేష్ నాయుడు రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.




# టీడీపీ పాలనలోనే అర్హులందరికీ పెన్షన్

నియోజకవర్గ పరిశీలకులు దినేష్ రెడ్డి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం గూడుపల్లి పంచాయతీ,చెరువుకిందపల్లి గ్రామంలో శుక్రవారం తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ పరిశీలకులు పోలంరెడ్డి దినేష్ రెడ్డి,సచివాలయ,రెవెన్యూ, పంచాయతి సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరంలిసుపరిపాలనలో తొలి అడుగులి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలతో మమేకమై ఏడాదిగా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. అంతేకాకుండా కరపత్రాలను అందజేసి సూపర్ సిక్స్ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. ప్రతిపక్ష వైకాపా వైఖరిని ఎండగట్టారు. ఏడాది కాలంలో రైతులను ఆదుకోవడానికి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు అనేక పథకాలను,తీసుకురావడంతో పాటు సబ్సిడీతో పనిముట్లు యాంత్రిక పరికరాలను అందజేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కిందని కొనియాడారు. మున్ముందు ప్రజలకు మరింత సంక్షేమ పాలన అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడు, గుత్తికొండ త్యాగరాజు, యర్రగుడి సురేష్, సుబ్బి నాయుడు,కెవి రమణ, నారాయణ, గోపాల్, కృష్ణమూర్తి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# మిథున్ రెడ్డి అరెస్టుపై తీవ్రంగా నిరసనలు

**పీలేరు మేజర్ న్యూస్ :** రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై అభిమానుల వెల్లువ రాను రాను ఎక్కువ అవుతున్నది. సంవత్సరానికి మునుపు జరిగిన ఎన్నికలలో వైసిపి అభ్యర్థులలో 175 స్థానాలకు గాను 11 మంది అభ్యర్థులు గెలుపొందారు. ఎంపీ అభ్యర్థులలో 25 గాను నలుగురు మాత్రం గెలుపొందారు. వీరిలో మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ్ముడు తంబళ్లపల్లి శాసనసభ్యుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి తనయుడు రాజంపేట ఎంపీ వెంకట మిథున్ రెడ్డి గెలుపొందారు. గత పది సంవత్సరాల పాలనలో రాజంపేట సెగ్మెంట్ లోని రాజంపేట రైల్వే కోడూరు రాయచోటి తంబళ్లపల్లి మదనపల్లి పీలేరు నియోజకవర్గాలు ఉన్నాయి. ఈఆరు నియోజక వర్గాల లోని ప్రజ ల ప్రజా ప్రతినిధుల అభి మానాన్ని ఆయన చూడగు న్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పాటు తన సొంత నిధులను కూడా ఖర్చుపెట్టి అభివృద్ధిచేశారు. మిథు న్‌రెడ్డిఒక సామాన్య కార్యకర్తగానే మెలిగారు. ఎన్నడూ అధికార దర్పణాన్ని చూపలేదు. రాజమండ్రి సెంట్రల్ జైలు లో రిమాండ్ ఖైదీగా ఉన్న అతన్ని చూడటానికి ప్రతి దినం వందల సంఖ్యలో పోతు న్నారు. దీనికి తోడు పార్టీనాయకులుకార్యకర్తలు అభిమానులుఅతనిఅరెస్టుపైతీవ్రంగా నిరసనలుతెలుపుతున్నారు. ఆయన కడిగిన ముత్యం వలే జైలు నుండి బయటకు రావాలని ఆలయాలలో మసీదులలో చర్చిలలో ప్రార్థనలు చేస్తున్నారు. తిరుపతిలోని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటి వద్ద ప్రతి దినం వేలమందివచ్చి సానుభూతితో పాటు తమ మద్దతును తెలుపుతున్నారు.

